జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం | 6 | డిసెంబర్ | 2024 • పేజీలు : 9

## మహిళా మావోయిస్టు లొంగుబాటు

**ఆదివాసీల్లో ఆదరణ కోల్పోతున్న మావోలు**

**అభివృద్ధికి ఆటంకంగా మావోయిస్టులు**

**జన స్రవంతిలో కలవండి ప్రభుత్వ పథకాలు అందిస్తాం: ఎస్పీ రోహిత్ రాజ్**




చర్ల,డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి )

తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్లో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి పలు శాఖల్లో పని చేస్తూ నేటి వరకు మావోయిస్టు గా చలామణి అవుతూ గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు ఎదుట లొంగిపోయిన మహిళా మిగతా 2లో...



## అనుకున్న స్థాయిలో...

# జరగడం లేదు..?

**నిధులు సరే...విధుల మాటేంటి...**

**కొరగాకుండా పోతున్న స్కూల్ కాంప్లెక్స్ నిధులు...**

**జిల్లాలో 90 స్కూల్ కాంప్లెక్స్ లకు రూ. 29.70 లక్షలు విడుదల**

కొత్తగూడెం / డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి ):

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కసరత్తు మొదలు పెట్టింది. అందుకు అనుగుణంగానే సరిపడ నిధులు విడుదల చేస్తుంది. ఆ నిధులతో సామర్థ్యాలను బట్టి తరగతుల వారిగా విద్యార్థులకు కృత్యాధారణ బోధన చేసేందుకు ఈ నిధులు వినియోగించాల్సిఉంది. అయితే అనుకున్న స్థాయిలో ఊహించినంత సామర్థ్యాలు విద్యార్థులు సాధించలేక పోతున్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మెరుగు పరిచేందుకు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు గతంలో ఒక్కొక్క కాంప్లెక్స్ కు రూ. 28 వేల రూపాయలను విడుదల చేసింది. గతంకంటే ఎక్కువగా మరింత శక్తివంతం చేసేందుకు ఈ ఏడాది మరో రూ. 5 వేల రూపాయలను అదనంగా పెంచి ఒక్కో పాఠశాలకు 33వేల రూపాయలను కేటాయించింది. దీనిని బట్టి చూస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 90 స్కూల్ కాంప్లెక్స్ లకు గాను రూ. 29.70 లక్షల నిధులను విడుదల చేసింది.

**ఆశించిన స్థాయిలో అనుకున్నట్లు జరగడం లేదు..**

ఆయా మండలాల వారీగా ఉన్న స్కూల్ కాంప్లెక్స్ లు ,5 నుండి 10 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను అనుసందానం చేసుకుని ఆ పాఠశాలలో ప్రాథమిక స్థాయిలో బోధనలు అందించాల్సిన సామర్థ్యాలను సమకూర్చుకునేందుకు నెలకు ఒక్కసారి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఏర్పాటు చేసి ఆ సమావేశంలో ఆయా ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలతో పాటు సామర్థ్యాల తయారీ కోసం పాఠశాలల స్థాయిని బట్టి ఈ కాంప్లెక్స్ నిధులను ఖర్చు పెట్టాల్సి ఉంది. అయనప్పటికీ నెలలో ఒక్కసారి జరిగే సమావేశానికి హాజరయేయ ఉపాధ్యాయులకు కనీసం చాక్ పీస్ ఇచ్చే పరిస్థితి కనపడడం లేదు. తరగతులను బట్టి బోధించాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉపయోగపడే మిగతా 2లో...



# నడకతో... రోగాలను జయిద్దాం...

**మారుతున్న జీవనశైలితో నడకకు ప్రాధాన్యం**

**ఉదయం, సాయంత్రం వేళల్లో వాకర్ల సందడి**

**ప్రజల్లో ఆరోగ్యంపై పెరిగిన శ్రద్ధ**

భద్రాచలం, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి ):

నేటి ఆధునిక కాలంలో టెక్నాలజీ పెరిగి మానవాళికి శారీరక శ్రమ తగ్గింది. దీంతో అనేకరకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. మానసిక ఆందోళన, ఒత్తిడి వంటివి జీవితాలను తలకిందులు చేస్తున్నాయి. మారుతున్న జీవన శైలి కారణంగా అనేక మంది ఊబకాయం, షుగర్, బీపీ తదితర దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్నారు. వీటన్నింటినీ ఎదుర్కొనేందుకు నడక చక్కటి ఆరోగ్య సూత్రమని వైద్యనిపుణులు చెబుతున్నారు. కేవలం మందుల తోనే సరిపెట్టుకోకుండా క్రమం తప్పకుండా వాకింగ్ అలవాటు చేసుకుంటే మెరుగైన ఆరోగ్యం సొంతమవుతుందని సూచిస్తున్నారు. రెండేళ్లపాటు మరణమృదంగం వాయించిన కొవిడ్ మహమ్మారి సైతం ఆరోగ్యం పట్ల హెచ్చరికలు జారీచేసి వెళ్లింది. ఈ అనుభవంతో మిగతా 2లో...

## విద్యార్థుల భవిష్యత్ పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి: ఐటిడిఏ పీవో




భద్రాచలం, డిసెంబర్ 5( ప్రజాజ్యోతి ):

గిరిజన విద్యార్థుల భవిష్యత్ బాగుండాలంటే తప్పనిసరిగా హెచ్ఎం, వార్డెన్, సబ్జెక్టు టీచర్లు ప్రత్యేక దృష్టి సారించాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. గురువారం బీఈడీ కళాశాలలో ఆయన ఉమ్మడి జిల్లాలోని హెచ్ఎం, వార్డెన్లు, సబ్జెక్టు టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన మెనూతో పాటు ఉద్దీపకం బుక్లెట్ ఉదయం,సాయంత్రం స్టడీ అవర్స్ తప్పకుండా నిర్వహించి వంద రోజుల ప్రణాళికను విజయవంతం చేసి పదవ తరగతి పిల్లలందరూ అత్యుత్తమ గ్రేడ్లలో ఉత్తీర్ణత సాధించేలా శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక ద్వారా చేపట్టాల్సిన కార్యాచరణపై ఆయన అవగాహన కల్పించారు. ఆశ్రమ పాఠశాలల్లో ఈ ఏడాది ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టినందున సులభమైన పద్ధతిలో పిల్లలకు అర్థమయ్యే రీతిలో పంపిణీ చేసిన ఉద్దీపకం వర్క్ బుక్ స్టడీ అవర్స్

## ఛత్తీస్ ఘడ్ లో మావోల ఘాతకం

**ఇద్దరు సర్పంచులను నరికి చంపిన మావోలు**





చర్ల,డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి )

ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో నక్సల్స్ మరోసారి దుశ్చర్యకు పాల్పడ్డారు. 48 గంటల వ్యవధిలో ఇద్దరు మాజీ సర్పంచ్ లను నక్సల్స్ అతి కిరాతకంగా నరికి చంపారు. . భైరామ్ గఢ్బ్లాక్ లోనిబిర్యాభూమిమాజీ సర్పంచ్ సుక్లూ ఫర్సాను రెండు రోజుల క్రితం దలేర్ వద్ద కిడ్నాప్ చేసినట్లు,మావోయిస్టుల చెరలో బందీగా ఉన్న సుక్లూ ఫర్సాను విడుదల చేయాలని ఆయన కూతురు ఫర్సా యామిని నక్సల్స్ ను సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తి చేసినప్పటికీ కనికరించకుండా హత్య చేసినట్లు తెలిసింది. ఈ దుర్ఘటన అనంతరం ఒక రోజు గడవక ముందే నైమేడ్ పోలీసు స్టేషన్ పరిధిలో మాజీ సర్పంచ్ సుఖరామ్ ను కిడ్నాప్ చేసిన మావోయిస్టులు సుఖరామ్ ను హత్య చేసి తర్వాత మృత దేహాన్ని రహదారిపై పడవేసి మృత దేహాల వద్ద నక్సల్స్ లేఖను వదిలి వెళ్లారు. ఈ ఘటనకు మావోయిస్టు పార్టీ గంగులూరు ఏరియా కమిటీ పాల్పడినట్లు అక్కడ వదిలి వెళ్లిన మిగతా 2లో...

## విద్యార్థుల భవిష్యత్ పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి: ఐటీడీఏ పీవో రాహుల్



(మొదటి పేజీ తరువాయి...)

పెంచాలని, స్పెషల్ ఆఫీసర్లు వర్క్ బుక్స్ గురించి పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నారో పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యార్థులు పాసయ్యేలా సబ్జెక్టు టీచర్లు, హెచ్ఎం, వార్డెన్లు ప్రోత్సహించాలని, అన్ని సబ్జెక్టుల సిలబస్ పూర్తి చేయాలని, విద్యార్థులు పరీక్షలు బాగా రాసేలా చూడాలన్నారు. మెనూ క్రమం తప్పకుండా పాటించి విద్యార్థులకు ఆరోగ్యవంతమైన ఆహారం అందించాలని, వారి ఆరోగ్యం, చదువు విషయంలో ప్రత్యేక శ్రద్ధ రూపొందాలన్నారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై కఠినచర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ మణెమ్మ, విజయలక్ష్మి, ఏసీఎంవో రమణయ్య, శ్రీరాములు, ఎటీడీవోలు జహీరుద్దీన్, అశోక్ కుమార్, చంద్రమోహన్, సత్యవతి, రాధమ్మ, జీసీడీవో అలివేలు మంగతాయారు, ఐటీడీఏ స్పెషలాఫీసర్లు బాస్కరన్, ఉదయ్ కుమార్, మునీర్పాషా, హరికృష్ణ, హెచ్ఎంలు, వార్డెన్లు పాల్గొన్నారు.

## చత్తీస్ ఘడ్ లో మావోల ఘాతకం

(మొదటి పేజీ తరువాయి...)

లేఖలు స్పష్టం చేశాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పీఎల్జీఏ 24వ వార్షికోత్సవాల నేపథ్యంలో నక్సల్స్ 48 గంటల్లో ఇద్దరు మాజీ సర్పంచ్ లను హతమార్చిన ఘటనతో అటవీప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది. రెండు కుటుంబాల్లో విషాదం నెలకొంది.

## అనుకున్న స్థాయిలో జరగడం లేదు..

(మొదటి పేజీ తరువాయి...)

మెటీరియల్ ను ఈ స్కూల్ కాంప్లెక్స్ నిధుల నుండే ఖర్చు పెట్టాల్సి ఉంది. అయనప్పటికీ ఉన్నత విద్యా శాఖాధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ స్కూల్ కాంప్లెక్స్ నిధులు దారి మళ్ళుతున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ ఆలోచన ప్రకారం ఈ ఏడాది పెంచిన కాంప్లెక్స్ నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం జరిగేలా ఉన్నత అధికారులు దృష్టి సారించాల్సి ఉంది. అయితే ఈ నిధులను సమావేశంలో పెట్టిన ఖర్చులు ఖచ్చితంగా లెక్కలు చెప్పాల్సిన కాంప్లెక్స్ హెచ్ ఎం పాఠశాలలకు ఖర్చు పెట్టకుండా దుర్వినియోగం చేస్తున్నట్లు తెలుస్తుంది. సమావేశానికి హాజరయ్యే వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు వారి సొంత ఖర్చులతో మెటీరియల్ ను తయారు చేసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ పరంగా సమకూరిన కాంప్లెక్స్ నిధులు ఏ మేరకు ఖర్చు పెట్టాలి అనేది ప్రశ్నార్థకంగా మారింది.

# మహిళా మావోయిస్టు లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి...)

మావోయిస్టు మడివి మంగ్లీ వైఫ్ ఆఫ్ కరటం రాజేష్. బీజాపూర్ జిల్లాలోని పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోగల మెట్టగూడెం గ్రామానికి చెందిన మడివి మంగ్లీ గురువారం నాడు సిపిఐ మావోయిస్టు పార్టీ క్రాంతికారి ఆదివాసి మహిళా సంఘం(కె ఏ ఎం ఎస్ )సౌత్ బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన మడివి మంగ్లీ వైఫ్ ఆఫ్ కారటం రాజేష్ మాజీ (డీకేఎస్ జెడ్ సి సభ్యుడు )మావోయిస్టు 40 సం లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ ఎదుట లొంగిపోయినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈమె గత 21 సంవత్సరాలుగా మావోయిస్టుగా పని చేసిందని, 2003 నుండి 2004 వరకు సిపిఐ మావోయిస్టు పార్టీ (సి ఎన్ ఎమ్ ) చైతన్య నాట్యమండలిలో పనిచేయడం జరిగిందని, 2007వ సంవత్సరంలో మావోయిస్టు పార్టీలో ఎల్ఓసి కమాండర్ గా ఉన్న కరటం రాజేష్ ని వివాహం చేసుకున్నట్లు, 2008లో 8వ ప్లాటూన్ కిష్టారం ఏసి, 2009 నుండి 2017 వరకు ఏసీఎం కేడర్ గా పని చేసినట్లు ఆయన తెలిపారు. 2018లో భర్త కరటం రాజేష్ (పెరాలసిస్)అనారోగ్య కారణంగా భర్తను చూసుకోవడానికి ఈమెను మావోయిస్టు పార్టీ కమిటీ మీనగట్టకు పంపించడం జరిగినట్లు ఆయన తెలిపారు. అంతేకాక 2022లో మావోయిస్టు పార్టీ మడివి మంగ్లీ కి (కే ఏ ఎం ఎస్ ) క్రాంతికారి ఆదివాసి మహిళా సంఘానికి ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించి పాలగుడెం, గొమ్ము గూడ, ఇట్టు గూడా, మేనగుట్ట, జలేరు గూడ, ఆర్పిసీల బాధ్యతలు చూసుకుంటూ, కూకటి వెంకటయ్య@ వికాస్, డికెఎస్ జెడ్ సి ను కూడా చూసుకుంటూ నేడు ఆమె లొంగిపోయే వరకు బాధ్యతలు చేపట్టినట్లు జిల్లా పోలీస్ బాస్ తెలిపారు. గతంలో ఈమె 2007లో కుంట పిఎస్ పరిధిలో గల ఇంజరం గ్రామం వద్ద భద్రత బలగాలపై ఐఇ డి పేలుడు ఘటనలో మంగ్లీ (కిష్టారం ఏసి) పాల్గొన్నట్లు, 2009లో పిడిమల్ గ్రామ సమీపంలో పెట్రోలింగ్ బలగాలపై జరిగిన దాడిలో (8వ ప్లాటూన్ ) పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. గత కొంతకాలంగా నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు ఆదివాసీల అభ్యున్నతి అభివృద్ధిని అడ్డుకుంటూ, ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేస్తూ ఆదివాసీల తిరస్కరణకు గురవుతూ, మావోయిస్టు పార్టీ చలామణి అవుతున్న నేపథ్యంలో పార్టీలో ఉన్న ఆదివాసులు ఒక్కొక్కరుగా లొంగిపోతూ జనజీవన స్రవంతిలోకి రావడం శుభ పరిణామమని, ఆయన అన్నారు. ఇప్పటికైనా పోయింది ఏమీ లేదు జనజీవన స్రవంతిలోకి రావాలనుకునే మావోయిస్టులారా మీరు నేరుగా గాని, మీ బంధుమిత్రుల ద్వారా గాని, మీ సమీప పోలీస్ స్టేషన్లో లేదా జిల్లాలో ఏ పోలీస్ స్టేషన్లోనైనా నేరుగా వచ్చి లొంగిపోవచ్చని, లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# నడకతో ... రోగాలను జయిద్దాం

(మొదటి పేజీ తరువాయి...)

ప్రజల్లో కాస్త మార్పు వచ్చింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు వారి పరిమితిని బట్టి నడిచేస్తున్నారు. వయస్సుకు సరిపడా అడుగులు వేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు.

**ఉదయం, సాయంత్రం నడక**

ఉదయం నడక, సూర్యరశ్మితో ఎముకల్లో కాల్షియం లోపా లను అధిగమించవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. దీంతో భద్రాచల పట్టణవాసులు సూర్యుడు ఉదయించక ముందే జూనియర్ కళాశాల మైదానం , ఎంపీడీఓ ఆఫీస్ నందు గల పల్లె ప్రకృతి వనం , గోదావరి కరకట్ట ,కూనవరం రోడ్ గుండా భద్రాచలం పొలిమేర వరకు చకచకా నడిచేస్తున్నారు.. ఉదయం వేళ కుదరని వారు మాత్రం సాయంత్రం నుంచి రాత్రి వరకు వాకింగ్ కు సమయాన్ని కేటాయిస్తున్నారు. సాయంత్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వేదికగా మారింది. వాకింగ్ అనంతరం వ్యాయామాలు, యోగా చేస్తున్నారు. పాఠశాలల మైదానాలే కాక జాతీయ రహదారి వెంబడి వాకర్స్ సంఖ్య పెరుగుతోంది.

**నడక జీవిత కాలాన్ని పెంచుతుంది...**

**పటేల్ లక్ష్మీనారాయణ (ప్రభుత్వ ఉపాధ్యాయుడు )**



30 సంవత్సరాలు దాటిన వారంతా నడకను దినచర్యగా పెట్టుకోవాలి. నడక వల్ల గుండె, ఊపిరితిత్తులకు రక్త ప్రసరణ సక్రమంగా జరుగుతుంది. దీంతో గుండె సంబంధిత జబ్బులు దరిచేరవు. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. ఎముకలు దృఢంగా మారుతాయి.

**వాకింగ్ తో ఉల్లాసం...**

**లకావత్ వెంకటేశ్వర్లు (జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ )**




వాకింగ్ చేస్తుంటే ఎంతో ఉల్లాసంగా ఉంటుంది. మానసిక ఒత్తిడి అధికమవుతున్న నేటి రోజుల్లో ప్రతీ ఒక్కరు వాకింగ్ చేయాలి. వాకింగ్ తో బీపీ, షుగర్ వంటి వ్యాధులు రావు. వాకింగ్ చేయని రోజు ఎంతో బద్ధకంగా ఉంటుంది. ఏ పనీ చేయాలని పించదు.

**నడకతో ప్రయోజనాలివే**

క్రమం తప్పకుండా నడవడం వల్ల శరీరంలో ఎండార్ఫిన్స్ అనే హార్మోన్లు విడుదలై మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్, కంగారు అంశాలను అధిగమించవచ్చు. గుండె సంబంధిత జబ్బులు, పక్షవాతం వంటివి దరిచేరవు. గుండె, ఊపిరితిత్తులకు రక్తప్రసరణ సక్రమంగా జరిగి సమర్థవం తంగా పనిచేస్తాయి. అధిక రక్తపోటు, మధు మేహం, కొలెస్ట్రాల్ వంటి రోగాలను నియంత్రిస్తుంది. కీళ్లు, కండరాలు సాగుతూ శక్తి పెరిగి నడిచేందుకు పూర్తి స్థాయిలో సమతుల్యత తీసుకవస్తుంది. శరీరంలోని అధిక కొవ్వు శాతాన్ని తగ్గిస్తుంది. శరీరానికి మంచి శ్వాస అధికస్థాయిలో ఆక్సిజన్ తీసుకునేలా చేస్తుంది. ఎముకలు దృఢంగా తయారవుతాయి. మానసికంగా, ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని ఇస్తుంది. రక్తంలోని కొవ్వు కరుగుతుంది విటమిన్ డి లోపం ఉండదు. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తాటి

*ములకలపల్లి, డిసెంబర్ 05, ప్రజాజ్యోతి:*



మండలంలో పలు కుటుంబలను గురువారం అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పరామర్శించారు. ముందుగా మండల కేంద్రానికి చెందిన టీడీపీ నాయకుడు, ప్రముఖ వ్యాపారి బిక్కుమళ్ల సుధాకర్ హృద్రోగ సమస్యతో శస్త్ర చికిత్స చేసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముత్యాలంపాడు గ్రామానికి చెందిన కుంజా వెంకటేశ్వర్లు కుమార్తె అఖిల అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. జగన్నాథపురం గ్రామంలో జరిగిన కొత్త ప్రశాంత్ దశదినకర్మల్లో పాల్గొని ప్రశాంత్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నల్లివారి గూడెం గ్రామానికి చెందిన బొంతు రత్తయ్య మృతి చెందగా ఆయన పార్థివదేహాన్ని సందర్శించి, పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట గాదెగోని వెంకటేష్ గౌడ్, ముతిలిఫ్, రాజు తదితరులు ఉన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పదవీ కి ఆదిత్య రాజీనామా

*ములకాలపల్లి, డిసెంబర్ 05, ప్రజాజ్యోతి:*



ఫలితాలు వెలువడిన ఒక్కరోజులోనే యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కటికనేని ఆదిత్య తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో తిమ్మంపేట గ్రామానికి చెందిన కటికనేని ఆదిత్య మండల అధ్యక్షుడిగా పోటీ చేశారు. మూడవ స్థానం రావడంతో మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైనట్లు బుధవారం ఫలితాలు వెలువడిన నేపథ్యం గురువారం పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కమిటీకి రాజీనామా పత్రాన్ని సమర్పించినట్లు ఆదిత్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆ పదవిలో కొనసాగా లేక రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



# అభివృద్ధి పనులపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి

## వేరువేరు రోడ్లు, ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిలను సందర్శించిన – జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేంధర్



**టేకులపల్లి, డిసెంబర్05, ప్రజాజ్యోతి:**

టేకులపల్లి మండలంలోని అనేక అభివృద్ధి పనులలో భాగంగా వేరువేరు రోడ్లను మద్రాస్ తండా నుండి మేల్లమడుగు రోడును, కుంటల్ల నుండి బేతంపూడి రోడ్డును, పాతతండా నుండి రాంపురం గ్రామానికి వెళ్లే మధ్యలో ఉన్న వాగు పై లెవెల్ లో ఉన్న వంతెన వర్షాకాలం, చిన్న వర్షానికి గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్న, రాకపోకల అంతరాయం విషయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ కు గ్రామస్తులు తెలిపారు. ఇట్టి వంతెన, రోడ్ల విషయాలను ఎమ్మెల్యే కోరం కనకయ్య, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరగా ఈ యొక్క పనులు చేసి పెడతామని గ్రామస్థులకు కోరం సురేందర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇది గణేష్, బన్నీ, కోటి, విజయ్, సుదీప్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



**జూలూరుపాడు, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

ఆటో డ్రైవర్ ల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర వ్యాప్తంగా 7వ తేదీన జరిగే ఆటోల బందు కార్యక్రమమును జయప్రదం చేయాలని జూలూరుపాడులో ఆటో బంద్ వాల్ పోస్టర్ను ఆవిష్కరించటం జరిగింది ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ యూనియన్ నాయకుడు శివకృష్ణ మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకము వల్ల నష్టపోయిన ఆటో క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 15 వేల రూపాయలు ఇవ్వాలని, ఆటో కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఆటో కార్మికుల రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, గత పాలకుల లాగా కాకుండా కార్మికుల అవసరాలను గుర్తించి వారికి న్యాయం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా జరిగే బందులో ఆటో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గార్లపాటి వీరభద్రం, పానుగంటి మహేష్, ఎస్కే బుడెన్ నరసింహారావు, శివ, దాసు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం





**భద్రాచలం, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):**

భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధాన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కబ్జాల చెర నుంచి కుంటలను చెరువులను కాపాడాలని దీక్షలు



**జూలూరుపాడు, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

జూలూరుపాడు మండల వ్యాప్తంగా చెరువుల కుంటలు కబ్జాకు గురై నీటి నిలువ ఉండే వీలు లేక భూగర్భ జలాలు అంతరించిపోతూ ఉన్నవి రైతుల పంటలకు నీరు అందక రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వీటన్నిటికీ పరిష్కారం కావాలి అంటే మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు కుంటలు నక్షాలో ఉన్నట్లుగా సర్వే చేసి హద్దులు నిర్మిస్తేనే చెరువులు కుంటలు మిగులుతాయి అంటూ ఈరోజు జూలూరుపాడు తహసిల్దార్ కార్యాలయం ముందు శాంతియుత దీక్షకు నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గ ప్రసాద్ నాయక్, బి.ఎస్.పి పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి జరిపోతున్న నరేష్ కుమార్, బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు, మాల మహానాడు మండల అధ్యక్షులు బడుగు వీరస్వామి, చరణ్, బాలు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రపంచ మృత్తిక దినం



**జూలూరుపాడు, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామం నందు ఈరోజు ఏఈఓ విజయ భాను గారి ఆధ్వర్యంలో ప్రపంచ మృతిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేలల ఆరోగ్యంపై రైతులకు అవగాహన కల్పించిన మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్ రైతులు ధర్మరాజు వెంకట నారాయణ మరియు రైతుసంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత వ్యవసాయ మార్కెట్ ను ఏర్పాటు చేయాలి

## CPI(Ml) జిల్లా నాయకులు బిక్షం డిమాండ్




**జూలూరుపాడు, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

పత్తి పంట అధికంగా పండుతున్న మండలాల్లో తక్షణమే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం డిమాండ్ చేశారు. గురువారం జూలూరుపాడు కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పత్తి పంట చేతి కొచ్చి నెలలు దాటుతున్నప్పటికీ సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేయటంలో మార్కెటింగ్ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో అధికంగా పత్తి వండుతున్న జూలూరుపాడు మండల కేంద్రంలో ఉన్న ఉప మార్కెట్ యార్డును శాశ్వత వ్యవసాయ మార్కెట్ గా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కొత్తగూడెం మార్కెట్ కు అనుసంధానంగా సుజాతనగర్ లో కూడా ఉప మార్కెట్ యార్డును ఏర్పాటు చేసి రైతులకు మేలు జరిగే విధంగా వ్యవసాయ శాఖ చూడాలని కోరారు. జిల్లాలో ప్రధానంగా జూలూరుపాడు సుజాతనగర్ చంద్రుగొండ టేకులపల్లి గుండాల ఆళ్లపల్లి, పాల్వంచ ములకలపల్లి దమ్మపేట, తదితర మండల కేంద్రాల్లో, కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్, బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్, చర్ల వ్యవసాయ మార్కె ట్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ లలో సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద దళారుల ప్రమేయం లేకుండా మార్కెటింగ్ శాఖ అధికారులు పర్యవేక్షించాలని ఆయన కోరారు.

కేంద్ర పాలకుల కార్పోరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొని నష్టపోతున్నారని ఆయన ఆరోపించారు. రైతులు పండిస్తున్న అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ సిపార్సులు మేరకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్నా మోడీ ప్రభుత్వం నిమ్మకనేరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 2024,2025 సంవత్సరానికి 5 .35 శాతం పెంచి వరిక్వింటాకు 2300 మద్దతు ధరలను నిర్ణయించిందని, రైతుల డిమాండ్ ప్రకారం పంటల పెట్టుబడి ఖర్చు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధరలను పెంచడం లేదని ఆయన ఆరోపించారు. వరి పంట పండించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించారని, వాటిని తక్షణమే రైతు ఖాతాలో జమ చేయాలని ఆయన కోరారు. ఈ మావేశంలో పార్టీ జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, బానోతు ధర్మ, రాయల సిద్దు పాల్గొన్నారు

# ఫీల్డ్ అసిస్టెంట్ల అధ్యక్షుడుగా మూడ్ రమేష్

## అభినందించిన సహచరులు






**జూలూరుపాడు, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

మండల వ్యాప్తంగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గాన్ని ఏర్పా టు చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో మండల ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షుడిగా మూడు రమేష్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా ఆయనని పలువురు సహచరులతోపాటు స్నేహితులు అభినందించారు ఈ సందర్భం గా మూడు రమేష్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

## పలు సమస్యలపై ఎంఈఓ కు వినతి పత్రం



*టేకులపల్లి, డిసెంబర్ 05, ప్రజాజ్యోతి:*

టేకులపల్లి మండల విద్యాధికారి జగన్ కు సమగ్ర శిక్ష ఉద్యోగులు, కేజీబీవీ, ఉపాధ్యాయులు, వర్కర్స్ ఎంఐఎస్, సీసీఓ, సిఆర్పిఎస్, ఐఈఆర్పిఎస్, మెసెంజర్ గురువారం పలు సమస్యలపై ఎంఈఓ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు, కేజీబీవీ, ఉపాధ్యాయులు, వర్కర్స్ ఎంఐఎస్, సీసీఓ, సిఆర్పిఎస్, ఐఈఆర్పిఎస్, మెసెంజర్ ఉద్యోగులందరి రెగ్యులర్ కొరకు గత సంవత్సరం డిసెంబర్ లో ముఖ్యమంత్రి ఇచ్చిన మాట సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ ప్రభుత్వం రాగానే రెగ్యులరైజ్ చేస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకోవాలని రాష్ట్ర, జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు డిసెంబర్ 6,7 వ తేదీలో రాష్ట్రంలో ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు చేపడుతున్నారు. అందులో భాగంగానే టేకులపల్లి సమగ్ర శిక్ష ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులుగా బాదావత్ భాస్కర్, ప్రధాన కార్యదర్శి కేజీబీవీ పార్వతి అధ్యక్షతన గురువారం టేకులపల్లి మండల విద్యాధికారి జగన్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు, వర్కర్స్ ఎంఐఎస్, సిసిఓ, సిఆర్పి, ఐఈఆర్పి మెసెంజర్ పాల్గొన్నారు.

## అక్రమ అరెస్ట్ లను తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ మండల కమిటీ

*దమ్మపేట, డిసెంబర్ 5(ప్రజాజ్యోతి);*

ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా, ఇదేనా ప్రజా పాలన, అధికారం అడ్డం పెట్టుకొని ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తారా, ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అని బీఆర్ఎస్ మండల నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రజాసమస్యలపై నిత్యం పోరాటం చేస్తున్న హుజరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డిని గురువారం, ఆయన ఇంటి వద్ద అరెస్ట్ చేస్తారనే సమాచారం తెలిసి అక్కడికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావును అరెస్ట్ చేయడాన్ని దమ్మపేట బి ఆర్ ఎస్ మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. అక్రమ అరెస్టులపై స్పందిస్తే పోలీసులు అరెస్టులు కొనసాగించటం బాధాకరం అని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు తెలిపారు. ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రజల తరపున ప్రశ్నిస్తే అధికారం అడ్డం పెట్టుకొని అరెస్టులు చేయడం ఎంత వరకు సబబని, ప్రజా పాలన పేరుతో ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని, ఇటువంటి ప్రజా వ్యతిరేక పాలనను గడిచిన కాలంలో ఎప్పుడు చూడలేదని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రులను, ఎమ్మెల్యేలు ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తే కేసులు, పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు, పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు, గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు, ప్రభుత్వం ప్రజలనుంచి బలవంతంగా గుంజుకుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు, ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు, ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకోని వాటిని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు, ప్రజలపై కేసులు, ప్రజాప్రతినిధులపై నిరంతరం కేసులు పెడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజానీకాన్ని భయబ్రాంతులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అరెస్ట్ లు అప్రజాస్వామికం అని, వారిని తక్షణమే విడుదల చెయ్యాలని పార్టీ మండల కమిటీ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

## అన్నదానానికి వితరణ



*భద్రాచలం, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి ):*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో అన్నదానానికి కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి ప్రశాంతినగర్ కు చెందిన దశరథ రామయ్య, కనకమ్మ దంపతులు రూ.50వేలు గురువారం వితరణగా అందజేశారు. ఈ వితరణను ఆలయ అధికారులకు సమర్పించారు. అనంతరం రామయ్యను దర్శించుకుని పూజలు చేశారు. అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగని వ్యక్తిగతంగా విమర్శిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

*బూర్గంపహాడ్, డిసెంబర్5, (ప్రజా జ్యోతి):*



బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక, రెడ్డిపాలెం, గ్రామాల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు తెల్లూరి సాంబశివ రావు మాదిగ, హక్కుల పోరాట సమితి విహెచ్పిఎస్ జిల్లా నాయకులు బుసి పాక జయమ్మ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగని వ్యక్తిగతంగా విమర్శిస్తున్న వర్గీకరణ వ్యతిరేకులారా ఖభర్దార్... తీరు మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. గత 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసి సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించిన యోధుడు మందకృష్ణ మాదిగ అని, వర్గీకరణను వ్యతిరేకించే స్వార్థపరులైన కొందరు మాల మనువాదులు రిజర్వేషన్ల దోపిడీకి మరిగి 58 కులాల వాటాను ఒక్క కులమే గత 30 సంవత్సరాలుగా అనుభవిస్తూ వ్యక్తిగతంగా మందకృష్ణ మాదిగని విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రులు, సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం, ముఖ్యమంత్రులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా, కుల, విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామ్యవాదులందరూ వర్గీకరణకు అనుకూలంగా ఉన్న విషయం తెలిసికూడా స్వార్థబుద్ధితో వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి రావడం కోసం, స్వలాభం కోసం పరేడ్ గ్రౌండ్ లో మాలల సభను నిర్వహించారని అన్నారు. మందకృష్ణ మాదిగ గ మీద ఇలాగే అవాకులు, చవాకులు పేలితే వ్యక్తిగతంగా విమర్శిస్తే జరగబోయే పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సారపాక గ్రామ గంట మస్తా న్ మాదిగ, కీసరి శ్రీను మాదిగ, సాయి మాదిగ, పడిదల నాగమణి, మంద సత్యవతి, మిరియాల నాగమణి, చిం టా బొందమ్మ, వంగూరి సావిత్రి, అగ్నిపత్రి వీరభద్ర, పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విభేదాలు

**–ప్రిన్సిపల్, లెక్చరర్ల మధ్య వార్?**

**–విద్యార్థులను బ్యాచులుగా ప్రోత్సహిస్తున్న వారేవరూ!**

**–వీరి వైఖరిపై డిఐఓకు అందిన ఫిర్యాదు**

**–విచారణ చేపట్టిన డిఐఓ**

**–విద్యార్థులకు పాఠాలు బోధించకపోవడంతో డిఐఓ అసహనం!**

**–తగ్గిన పరీక్ష ఫలితాలే ఇందుకు నిదర్శనమా!**





*ఇల్లందు, డిసెంబర్ 5, ప్రజాజ్యోతి:*

ప్రభుత్వ విద్యపై నమ్మకం కలిగించి వారికి పూర్తిస్థాయిలో మరింత నాణ్యమైన విద్యను అందించాలని చూస్తున్న ప్రభుత్వ ఆశయాలు నీరు గారే ప్రమాదం లేకపోలేదు. ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, లెక్చరర్ల మధ్య కొట్లాటల తమ పిల్లల చదువు అంధకారం అవుతుందనే ముందస్తు ఆలోచనతో కూలి పని చేసుకునే వారూ కూడా తమ పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎంతటి ఖర్చు అయినా భరిస్తూ ప్రైవేటు కళాశాలలోనే విద్యను అందిస్తున్నారు. పైగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తిస్థాయిలో క్వాలిఫైడ్ లెక్చరర్స్ తో పాటు విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నప్పటికీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ కళాశాలపై మొగ్గుచూపుతున్నారనేది వాస్తవం. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి బంగారు జీవితానికి బాటలు వేయాల్సిన లెక్చరర్ల మధ్యనే విభేదాలు రావడం విశేషం. ఇంకేముంది ఒకరిపై మరొకరు విభేదాలను పెంచుతూ మధ్యలో విద్యార్థులను బలిచేస్తున్నారన్న అపవాదు లేకపోలేదు. దీంతో విద్యార్థులకు పాఠాలు బోధించకుండా వారి మధ్య బ్యాచులుగా విభజించి ఎవరు ప్రోత్సహిస్తున్నట్లో అర్థం కానీ పరిస్థితి. ఇలా చిలికి చిలికి గాలి వానల మారి చివరకు విద్యార్థులు ఏకంగా డిఐఓకు ఫిర్యాదు చేసే వరకు వచ్చింది. వాస్తవానికి 2023లో ఇంటర్ పరీక్షల సమయంలో ఒకేషనల్ కోర్సు విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇచ్చేందుకు డబ్బులు అడుగుతున్నారని విద్యార్థులు డిఐఓకు ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో డిఐఓ కళాశాలకు వచ్చి విద్యార్థులతో మాట్లాడి ఎవరైనా హాల్ టికెట్స్ తో పాటు వేరే వాటి గురించి డబ్బులు అడిగి ఉంటే లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వాలని కోరగా ఒక్క విద్యార్థి మాత్రం రాసి ఇచ్చినట్లు సమాచారం. అసలు డిఐఓ కు ఫిర్యాదు చేసింది ఒకేషనల్ కోర్సు విద్యార్థులైతే అన్ని విభాగాల విద్యార్థులను విచారించడం ఏమిటనే ఆరోపణలు వస్తున్నాయి. ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న తంతుపై జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావును వివరణ కోరగా ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాల్ టికెట్స్, ఇతర విషయాలపై డబ్బులు అడిగినట్లు తనకు ఫిర్యాదు వచ్చిందని తెలిపారు. విచారణలో ఒక్క విద్యార్థి మాత్రమే లిఖితపూర్వకంగా రాసి ఇచ్చినట్లు పేర్కొన్నారు. కళాశాలలో విద్యాబోధన తగ్గిందని, దానికి నిదర్శనమే గత సంవత్సర ఫలితాలేనన్నారు. లెక్చరర్ లో పాఠాలు చెప్పకుండా ఒకరిపై మరొకరి విభేదాలతో ఘర్షణలకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు. ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల విభేదాలపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. కళాశాలలో ఎవరైనా విద్యార్థుల వద్ద నుండి డబ్బులు తీసుకుంటున్నట్లు తెలిస్తే విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ గ్యారెంటీల గారడి 6 అబద్ధాలు 66 మోసాలు, కరపత్రాలు పంపిణీ

### మోటార్ సైకిళ్ళ ర్యాలీ

*భద్రాచలం టౌన్, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి )*

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భద్రాచలం పట్టణంలో కాంగ్రెస్ గ్యారెంటీల గారడి 6 అబద్ధాలు 66 మోసాలు అనే పేరుతో కరపత్రాలు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా ఆధ్వర్యంలో పట్టణంలో పంచడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీ ఆర్ టీసీ బస్ స్టాండ్ ఆవరణ నుండి యుబి రోడ్, మసీద్ సెంటర్, పాత మార్కెట్, సాయిబాబా గుడి, రామాలయం వీధి, అంబేద్కర్ సెంటర్, చర్ల రోడ్, ఐ టీ డి ఎ రోడ్ మీదుగా బస్ స్టాప్ సెంటర్ లో ముగిసింది. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి కుంజా ధర్మా మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, మల్లి ఖార్జున్ ఖర్గే, మిగతా నాయకుల సమక్షంలో సోనియా గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల గురించి వాగ్దానాలు చేశారు అన్నారు. రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు 15000 రూపాయలు ఆర్థిక సహాయం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలు ఆర్థిక సహాయం, 2 లక్షల రూపాయల బ్యాంకు రుణాలు మాఫీ అంతా బూటకం అన్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన చదువుకుంటున్న అమ్మాయిలకు స్కూటీ ఇస్తాం అన హామీ కానీ, ప్రతీ నెల మహిళలకు 2500 రూపాయలు ఆర్థిక సహాయం, ఆడబిడ్డ పెళ్లికి ఇస్తాం అని చెప్పిన 1 లక్ష రూపాయలు కానీ, 1 తులం బంగారం కానీ ఇంకా అందని ద్రాక్ష లాగానే మిగిలింది అని వాపోయారు. వృద్ధులకు 4000 రూపాయలు పెన్షన్, 10 లక్షలు రూపాయల దాకా ఉచిత వైద్యం, ఇళ్ళు లేని వారికి ఇంటి స్థలం, నిర్మాణానికి 5 లక్షలు రూపాయలు ఇస్తాం అన్న హామీ, విద్యార్థులకు 5 లక్షలు రూపాయల విద్యా భరోసా కార్డు ఇస్తాం అన మోసపూరిత గారడీ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఉన్న అధికారాన్ని కూడా నియంతృత్వ ధోరణితో విద్యార్థుల, రైతుల సమస్యలపై పోరాటాలను ఉక్కుపాదంతో అణచివేస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని విమర్శించారు. ఇలాంటి ప్రభుత్వానికి రాష్ట్రాన్ని పరిపాలించే హక్కు ఎంతమాత్రం లేదు కావునా వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేసి దిగిపోవాలన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, ట్రిపుల్ఎక్స్ చక్రవర్తి, ఓబీసీ మోర్చా నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, మండల ఉపాధ్యక్షులు అల్లాడ వెంకట సుబ్బారావు, సూరత్ సుదర్శన్, గడ్డం శ్రీహరి, యువ మోర్చ మండల అధ్యక్షులు అన్నెం సాయి లక్ష్మణ్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి అన్నం హరీష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్, మండల కార్యదర్శిలు వనమా వెంకన్న, తలసాని శ్రీనివాస రావు పాల్గొన్నారు.



# ఆటల పోటీల విజేతలకు ఐటీడీఏ పీవో అభినందన

**భద్రాచలం, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):**



గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వికాసం పాఠశాలలో చదివే బాల, బాలికలు దివ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆటల పోటీల్లో మెడల్స్ సాధించడం పట్ల ఐటీడీఏ పీవో రాహుల్ గురువారం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. తన చాంబర్ లో జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తూ వినికిడిలోపం, అపాక్షిక దృష్టిలోపం ఉన్న చిన్నారులు చదువుకుంటూ వివిధ క్రీడల్లో పాల్గొని మెడల్స్ సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. రాష్ట్రస్థాయి క్రీడల్లో వినికిడిలోపం అనిత షాట్పుట్లో రెండవ బహుమతి పొందడం తో ఆమెను అభినందించారు. అపాక్షిక దృష్టి లోపం కలిగిన విద్యార్థి సందీప్, పరుగుపందెంలో వైశాలి, షాట్పుట్ లో మొదటి బహుమతి, వినికిడి లోపం ఉన్న బాలికలు అన్నపూర్ణ, అనిత రన్నింగ్, క్యారమ్స్ షాట్పుట్లో మొదటి బహుమతి, సాగర్, భానుశ్రీ, దీపిక రన్నింగ్, షాట్పుట్, క్యారమ్స్ రెండవ బహుమతి సాధించి గెలుపొందడం అభినందనీయమన్నారు. ఈ పతకాల సాధనకు కృషిచేసిన ప్రిన్సిపాల్, టీచర్లను పీవో అభినందించారు. డీడీ మణెమ్మ, ప్రిన్సిపాల్ అరుణకుమారి, టీచర్లు అరుణ, ప్రియాంక, కృష్ణవేణి, నాగలక్ష్మి, బాల, బాలికలు పాల్గొన్నారు.

# హరీష్ రావు అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం - బి ఆర్ ఎస్

**చర్ల, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని ప్రధాన కూడలి అయినటువంటి అంబేద్కర్ సెంటర్ వద్ద గురువారం చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కోకన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్ ల ఆధ్వర్యంలో మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై అక్రమ కేసు పెట్టారని, ఆయనను పరామర్శించడానికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావు ని అక్రమంగా అరెస్టు చేశారని ప్రజల తరుపున పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడతామంటే అదిరేది లేదు, బెదిరేది లేదంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు 420 హామీలు అమలు చేసే వరకు ప్రజాక్షేత్రంలో నిన్ను నిలదీస్తూనే ఉంటాం. నీ వెంట పడుతూనే ఉంటము అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, పంజా రాజు, కాకి అనిల్, తడికల బుల్లేబ్బాయి వేములవాడ కృష్ణార్జున్, గణేష్, తుర్రం రాజు, నిరంజన్, కుక్కడపు సాయి, మునిగల సాంబ, బిసి సెల్ అద్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, ఎస్టీ సెల్ కార్యదర్శి కారం కన్నారావు ఎస్సీ సెల్ కార్యదర్శి విజయరావ్, చర్ల టౌన్ కార్యదర్శి గాదంశెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక మొబైల్ యాప్ ఆవిష్కరణపై హర్షం

### మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం




**ఇల్లందు / డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం ఇందిరమ్మ ఇండ్లు ప్రత్యేక మొబైల్ యాప్‌ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు. గురువారం ఇల్లందు నియోజక వర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వార్డ్ కౌన్సిలర్లు పత్తి స్వప్న పాలాభిషేకం చేశారు. పట్టణ, మండల, యూనియన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, శ్రేణులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో పంచాయతీ కార్మికుడి మృతి

**బూర్గంపహాడ్, డిసెంబర్ 05, (ప్రజాజ్యోతి):**



విద్యుదాఘాతానికి గురైగురువారం సాయంత్రం పంచాయతీ కార్మికుడు మృతి చెందిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ఉప్పుసాకలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం భూక్య వెంకటేశ్వర్లు ఉప్పుసాక పంచాయతీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా ఉప్పుసాక ఎస్సీ కాలనీలో పంచాయతీ కార్మికులు ఇర్ప శ్రీను, కొట్టె నరసింహ, భూక్య వెంకటేశ్వర్లు చేతిపంపు మరమ్మతులు చేస్తున్నారు. ఈ క్రమంలో చేతి పంపు పైపులను పైకి లేపుతుండగా పైన ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్లు పైపులు తాకడంతో భూక్య వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందగా, శీను, నరసింహ లకు గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి ఎస్ఐ రాజేష్ హుటాహుటిన చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతుడు భూక్య వెంకటేశ్వర్లకు భార్య అరుణ, ఇద్దరు కుమారులు ఉన్నారు. వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

# ఐఏఎల్ రాష్ట్ర కార్యవర్గ కౌన్సిల్ సభ్యులుగా భద్రాద్రి న్యాయవాదులు

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి)**







తెలంగాణ రాష్ట్ర ఐఏఎల్ రెండవ రాష్ట్ర మహాసభలో భద్రాచలం బార్ నుండి ఐఏఎల్ రాష్ట్ర కార్యవర్గ కౌన్సిల్ సభ్యులుగా పేరాల వెంకటేశ్వర్లు, ఎం తరుణి, సాధనపల్లి సతీష్‌లకు స్థానం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో న్యాయవాదులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన పోరాడుతామని తెలియజేశారు. అంతేకాకుండా న్యాయవాదుల రక్షణ చట్టం కోసం పోరాడుతామని, భద్రాచలంలో సెషన్స్ ట్రైల్ కోర్టు ఏర్పాటు కోసం పోరాడుతాం అని తెలిపారు.

## పాఠశాల బాలికలకు కుట్టుమిషన్లు పంపిణీ



**భద్రాచలం, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):**

దివ్యాంగుల అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వికాసం పాఠశాల బాలికలకు కుట్టుమిషన్లు ఇస్తానని చెప్పగా వాటిని గురువారం భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి శివనాయక్ చేతులమీదుగా పంపిణీ చేశారు. దివ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు మెమోంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ అరుణకుమారి, సిబ్బందితో పాటు న్యాయవాది రవితేజ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు

### తెలిపిన మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కాకా రమేష్

**దమ్మపేట, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి);**




ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో దమ్మపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన కాకా రమేష్ ఉమ్మడి జిల్లా మంత్రులకు, స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి, తన ఎన్నికకు సహకరించిన పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులకు ఆయన పృత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఒక కాంగ్రెస్ కార్యకర్తగా పార్టీ అభివృద్ధికి అహర్నిశలూ శ్రమించిన తనను పార్టీ అధిష్ఠానం గుర్తించి తనకు ఈ పదవిని ఇచ్చి గౌరవించిందని, మండల యూత్ ప్రెసిడెంట్ గా తన భాధ్యతను మరింత పెంచిందని, ఈ క్రమంలో తాను యువజన కాంగ్రెస్ శ్రేణులను కలుపుకుని పార్టీ ని మండలంలో మరింత బలోపేతం చేస్తానని కాకా రమేష్ తెలిపారు.

## కారుణ్య నియామకాలకై ముఖాముఖీ



**ఇల్లందు, డిసెంబర్ 5, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం వీసం కృష్ణయ్య ఆదేశాల మేరకు గురువారం కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసులకు జియం కార్యాలయంలోని ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, జెకె ఓసి ఏజెంట్ కృష్ణ మోహన్ రావు ల ఆధ్వర్యంలో ముఖాముఖీ (ఇంటర్వ్యూ) నిర్వహించారు. ఇల్లందు ఏరియా జెకె 5ఓసి, సెక్యూరిటీ డిపార్ట్మెంట్ నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు వారి కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్ని వివరాలు నమోదు చేశారు. అర్హత కలిగిన వారికి ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించిన అనంతరం నియామక ఉత్తర్వులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సుధాకర్, సాయి స్వరూప్, సూపర్డెంట్ రామకృష్ణ, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జియంను సన్మానించిన ఖాజా గౌస్

**ఇల్లందు, డిసెంబర్ 5, ప్రజాజ్యోతి:**



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియంగా పదవి బాధ్యతలు స్వీకరించిన వీసం కృష్ణయ్యను గురువారం ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజాగౌస్మోహినుద్దీన్శాలువాతో ఘనంగా సన్మానించారు. సింగరేణికి పుట్టిల్లయిన ఇల్లందు ఏరియా మనుగడ కోసం తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకుడు కొండూరి చిన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కోరం శంకుస్థాపన కార్యక్రమాలు

**టేకులపల్లి, డిసెంబర్ 05, ప్రజాజ్యోతి:**



టేకులపల్లి మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో తూర్పుగూడెంలో 8:00 గంటలకు, ప్రేగల్లపాడు లో 8:30 గంటలకు, రాంపురం లో 9:00 గంటలకు, పాతతండలో 9:30 గంటలకు , కొత్తతండ 10:00 గంటలకు, టేకులపల్లి బ్రహ్మంగారి వీధిలో 10:30 గంటలకు, లచ్చతండాలో 11:00 గంటలకు, గోలియా తండా 11:10 గంటలకు, లక్ష్మీపురంలో 11: 00 గంటలకు, బర్లగూడెంలో 12:00 గంటలకు, జంగాలపల్లి లో 12:30 గంటలకు కాంగ్రెస్ ప్రభుత్వంలోని అభివృద్ధి పనులకు శంకుస్థాపన స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య చేయనున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. అనంతరం బర్లగూడెంలో మధ్యాహ్నం 1:00 గంటకు భోజనాల కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## రామాలయం జట్టు పై ఘన విజయం సాధించిన భద్రాచలం మీడియా జట్టు



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి )**

భద్రాచలం జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా గురువారం మధ్యాహ్నం రామాలయం, భద్రాచలం మీడియా జట్లకు మధ్య జరిగిన మ్యాచ్ లో మీడియా జట్టు అత్యధిక పరుగుల తేడాతో రామాలయం జట్టు పై ఘన విజయం సాధించింది. మొదటగా టాస్ గెలిచి బ్యాటింగ్ యెంచుకున్నా మీడియా జట్టు నిర్ణీత 10 ఓవర్లు ముగిసే సరికి కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయాయి 174 పరుగుల భారీ స్కోర్ సాధించింది.. అనంతరం బ్యాటింగ్ కి దిగిన రామాలయం జట్టు లక్ష్య చేధనలో తడబాటుకు గురై 10 ఓవర్లలో కేవలం 103 పరుగులు మాత్రమే సాధించి ఘోర పరాభవం చూసింది. భద్రాచలం మీడియా జట్టు 70 పరుగుల భారీ అధిక్యంతో గెలిచి సెమిస్ బెర్త్ ఖరారు చేసుకుంది. మ్యాచ్ లో కేవలం 22 బంతుల్లో 53 పరుగులు చేయడమే కాకుండ బౌలింగ్ లోను తన నైపుణ్యాన్ని చాటిన అన్వేష్ రెడ్డి కి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ దక్కింది. ఈ సందర్భంగా జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన సభ్యులను సీనియర్ రిపోర్టర్లు అనిల్ రెడ్డి, కుప్పాల నాగరాజు, మొగపు ఆనంద్, సలీం, బంధు కిరణ్ అభినందించారు.



# అభివృద్ధి మా లక్ష్యం, పనులను త్వరితగా పూర్తి చేయండి

### అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి ఎమ్మెల్యే పాయం

**గుండాల, ప్రజాజ్యోతి. 6.**



అభివృద్ధి మా ద్యేయమని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు గురువారం గుండాల మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి తో పాటు సంక్షేమం దిశగా ముందుకు పోతుందని ప్రజల సమస్యలే మా పార్టీ మా ప్రభుత్వ ఏజెండాని ఆయన అన్నారు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేసే దిశగా పనిచేయాలని ఆయన కోరారు మండలంలోని ముత్తాపురం గ్రామంలో నిర్మిస్తున్న ఏకలవ్య మోడల్ స్కూల్ పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు మెరుగుపరచాలని నాణ్యత పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని అధికారులను గుట్టేదారులను కోరారు ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఏకలవ్య పాఠశాల వరకు 45 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను శంకుస్థాపన చేశారు అనంతరం గుండాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రహరీ నిమిత్తం 22 లక్షలతో మంజూరైన పనులకు శంకుస్థాపన చేశారు లింగగూడెం దేవల్లగూడెం రోళ్లగడ్డ చీమల గూడెం గుండాల గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి కృషి తహసిల్దార్ ఇమ్మానియేల్ శ్యాంసుందర్ రెడ్డి పంచాయతి రాజ్ డి ఈ రామనాథం ఐటిడిఏ డి ఈ రాజు వివిధ గుండాల సిఐ రవీందర్ ఎస్సై రాజమౌళి వివిధ శాఖల ఏఈలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధారా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వారి ఆలయ నూతన చైర్మన్, డైరెక్టర్లు గా ప్రమాణ స్వీకారం

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 5(ప్రజాజ్యోతి )**



గురువారం భద్రాచలం ఆర్ టీ సి ఇన్ గేట్ వద్ద వెంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ గా జాస్తి గంగా భారతి, ప్రమాణ స్వీకారం చేశారు. టెంపుల్ వైస్ చైర్మన్ కుర్పాయి. ఈశ్వర హరి ప్రసాద్ రాజు, టెంపుల్ డైరెక్టర్స్ గా కొర్స జ్యోతి, తళ్ళబత్తుల. వర కుమారి, వల్లబారెడ్డి, ర మణ, మట్టా. పార్వతి పొడియం. ఉమా దేవి అమ్మవారి దేవాలయానికి నూతన చైర్మన్, డైరెక్టర్లు గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, అరికెల్ల తిరుపతిరావు, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, లకావత్ వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు గాడి. విజయ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల వెంకట్, కార్యదర్శి మాచినేని భాను, మహిళలు పిట్టల లక్ష్మీ కాంతం, మాదారి, శారద తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట



**చంద్రుగొండ, డిసెంబర్ 5( ప్రజా జ్యోతి ):**

చంద్రుగొండ మండలం గానుగుపాడులో గురువారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజనల్ ఇంజనీర్ జీ రంగస్వామి రైతులతో మాట్లాడుతూ కెపాసిటర్లు బిగించుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు తో పాటు ఆటో స్టార్టర్లు పెట్టుకోవడం వల్ల కలిగే నష్టాలను రైతులకు తెలియజేశారు. మోటార్లు ఆన్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరంగా తెలియజేసి అక్రమంగా వ్యవసాయ మూటలు నడుపుతున్న రైతులు విద్యుత్ శాఖ అధికారులకు డబ్బులు చెల్లించి రసీదు తీసుకొని సర్వీస్ రెగ్యులరైజ్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ రవికుమార్ ,విద్యుత్ శాఖ చంద్రుగొండ ఏఈ ఎంఎల్ నరసింహారావు, సబ్ ఇంజనీర్ నితిన్ రెడ్డి, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పిఓ చేతులు మీదుగా పోడు భూమి హక్కు పత్రాలు పంపిణి



**భద్రాచలం, డిసెంబర్ 5( ప్రజాజ్యోతి ):**

అన్నపురెడ్డిపల్లి మండలం గుంపెన గ్రామ పంచాయతీ, కట్టుగూడెం, చంద్రుగొండ మండలం దామరచర్ల పంచాయతీ, రామక్క బంజర గ్రామాలకు చెందిన 70 మంది ఆదివాసీ కోయ ,నాయకపోడు గిరిజన రైతులకు భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ వారి కార్యాలయంలో 220 ఎకరాల పోడు భూమి కి హక్కు పత్రాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన రైతులు పి ఓ రాహుల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ సోషల్ డెవలప్మెంట్ ట్రైబల్ లీగల్ సెల్ ఐటిడిఎ భద్రాచలం న్యాయవాదులు కీసరి శ్రీనివాసరావు, చీమల నరసింహరావు, చందా హనుమంత రావు, సున్నం రమేష్, కోర్సా. నరేష్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మయ్య మృతి

**గుండాల. ప్రజా జ్యోతి. 6.**

ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి స్థానిక నివాసి కామాలపాటి లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన గుండాల్లో గురువారం చోటుచేసుకుంది గుండాల మండల కేంద్రానికి చెందిన గామాల పార్టీ లక్ష్మయ్య గుండాల జిల్లా ఉన్నత పాఠశాలలో సుమారు 30 సంవత్సరాల పైగా అటెండర్ గా సేవలందిస్తూ ఉపాధ్యాయులు లేని సమయంలో సోషల్ పాఠాలను బోధించిన లక్ష్మయ్య మరణ వార్త స్థానికులను కలవరపరిచింది గత రెండు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. లక్ష్మయ్యకు నివాళి. లక్ష్మయ్య గుండాల తొలి తరం కమ్యూనిస్టు యోధుడని విప్లవ పార్టీ సానుభూతిపరుడని న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ కోరం సీతారాములు అన్నారు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన లక్ష్మయ్య ఆర్థిక దేహాన్నికి జెండా కప్పి జోహార్లు అర్పించారు వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో యాసారపు వెంకన్న ఎస్ కే అస్గర్ తదితరులు పాల్గొన్నారు



## నీళ్ల డ్రమ్ములో గడ్డి మందు కలిపిన
# గుర్తు తెలియని వ్యక్తులు : దెబ్బతిన్న మిర్చి తోట





*చంద్రుగొండ, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి ):*

ముందుగానే నీళ్ల డ్రమ్ములో నీటిని నింపి తర్వాతి రోజు మిర్చి తోటకు మందు కొడదాం అనుకున్నా రైతుకు రెండు రోజుల తర్వాత తాను గడ్డి మందు కొట్టానని ఆలస్యంగా తెలుసుకున్న రైతు దుఃఖం తోటి రైతులను కలచివేసింది. వివరాల్లోకెళ్తే చంద్రుగొండ మండలం రావికంపాడు రైల్వే స్టేషన్ సమీపంలో ఇమ్మడి శీను మూడు ఎకరాలు కౌలుకు తీసుకొని మిర్చి తోట వేశాడు. మూడు ఎకరాలకు లక్ష రూపాయలు కౌలుకు తీసుకుని వేసిన రైతుకు ఇప్పటివరకు నాలుగున్నర లక్షలు ఖర్చు అయ్యింది. మిర్చి తోట ఏపుగా పెరిగి కాయలు ఎర్రబారి రేపో మాపో మిర్చి తీతవస్తుందని ఆశపడిన రైతుకు గుండెలు అవిసేలా తాను తెలియకుండానే స్ప్రే చేసిన మందు గడ్డి మందు అని గురువారం వెళ్ళిన రైతుకు మిర్చి తోట ఆకులు రాలి చెట్లు ఎండిపోయే పరిస్థితికి కనపడ్డాయి. రెండవ తారీకు నీటి డ్రమ్ములను నింపి తదుపరి రోజు పై మందులు కొడదామని ఉంచుకున్న నీటిలో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి మందు కలిపారని దానివల్లనే మిర్చి తోట ఎండు బారిందని రైతు శీను తోటి రైతు ల వద్ద వాపోయాడు. పంట చేతికి వస్తే 15 లక్షల విలువ చేసే మిర్చి దిగుబడి వస్తుందని ఈ విషయంలో అధికారు లు ప్రభు త్వం ఆదుకోవాలని గద్గద హృదయంతో తెలిపాడు. ఈ విషయమై స్థానిక పో లీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విషయం తెలిసిన వెంటనే ఏవో వినోద్ మిర్చి తోటను పరిశీలించి వివరాలు సేకరించారు.

# ఏరియా హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

*భద్రాచలం టౌన్, డిసెంబర్ 5 ప్రజాజ్యోతి )*

ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ పేషెంట్ కేర్ ఇతర విభాగాలలో సేవలందిస్తున్న సుమారు 100 మంది ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులు గత మూడు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి వేతనాలను విడుదల చేపించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కార్మికుల పట్ల వారి విధానాలు ఏమాత్రం మారటం లేదని విమర్శించారు. ప్రతిసారి కార్మికులకు నాలుగైదు నెలల వరకు వేతనాలు విడుదల చేయకుండా కార్మికుల జీవితాలతో చెలగాటలాడుతున్నారని అన్నారు. కార్మికులకు జీతాలు అందక బయట అధిక వడ్డీలకు డబ్బులు అప్పుగా తీసుకుంటూ కాలం గడుపుతున్న పరిస్థితుల్లో ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చిన పరిస్థితుల్లో మార్పు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల వేతనాల విషయంలో వెంటనే ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని కార్మికులకు వెంటనే వేతనాలను ఇప్పించాలని డిమాండ్ చేశారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దుగా ఉన్న భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో కార్మికులకు వేతనాలు లేకపోతే తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు సేవలు సకాలంలో అందించాలన్న ఆసుపత్రి ఏరియా మొత్తం



పరిశుభ్రంగా ఉండాలన్న పేషెంట్లకు సేవ చేయాలన్న కార్మికులు పస్తులు ఉంటే అది ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కార్మికులు కడుపునిండా తింటే గాని పనిచేయలేని పరిస్థితులలో కనీసం కార్మికులు చేసిన పనికైనా వేతనం సకాలంలో ఇవ్వకపోతే కార్మికులు ఎలా పనిచేస్తారని నర్సారెడ్డి అధికారులను ప్రశ్నించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులు అందరి పరిస్థితి ఇదే విధంగా ఉన్న విషయాన్ని అధికారులు గుర్తించి తక్షణమే వారికి రావలసిన వేతనాలు చెల్లించే దానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అజయ్ కుమార్ హాస్పిటల్ వర్కర్స్ రమాదేవి, రమణ ,అంజలి, కుమారి, మమత, బాయమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతగా అందరం నేలను సంరక్షించుకుందాం

### రైతులు భూసారాన్ని కాపాడుకోవాలి..... డాక్టర్ విజయ్ కృష్ణ.. ఉద్యాన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త

### ఘనంగా ప్రపంచ మృత్తిక దినోత్సవం

*అశ్వారావుపేట, డిసెంబర్ 05, ప్రజాజ్యోతి:*

నేలలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, రైతులు వ్యవసాయ అభివృద్ధి అవసరానికి మితిమీరిన రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని, తద్వారా భూసారాన్ని కాపాడుకోవడం సాధ్యమవుతుందని ఉద్యాన వన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ విజయకృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని ఉద్యానవన పరిశోధన కేంద్రంలో ప్రపంచ మృత్తిక దినో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయం మనుగడకు భూమి చాలా ముఖ్యమని, సేంద్రియ ఎరువు (పశువులు, వాన పాముల ఎరువులు ) వాడుకోవడం వల్ల భూమిలో సారాన్ని కాపాడుకోవచ్చన్నారు. రసాయనక ఎరువులు అధిక మోతాదులో వేయడం వలన తాత్కాలిక ప్రయోజనం ఉన్న దీర్ఘకాలిక ఇబ్బందులు తప్పవన్నారు. పచ్చిరొట్ట ఎరువును పెంచి కలియ దున్నడంతో భూమి ఎంతో సారవంతమవుతుందని ,పంటల మార్పిడి విధానం వలన కూడా మృతికను కాపాడుకోవచ్చన్నారు. భూమి.. నీరే జీవనానికి ఆధారం అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో రీసెర్చ్ అసోసియేట్ మౌనిక, ఉద్యానవన పరిశోధన కేంద్ర సిబ్బంది కట్టా సుబ్బారావు, ఆకాంక్ష, రామకృష్ణ, ప్రసాద్, పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవాలు

*ములకలపల్లి, డిసెంబర్ 05, ప్రజాజ్యోతి:*

మిషన్ భగీరథ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లోని మంచినీటి ట్యాంకులు, చేతి పంపులు, డైరెక్ట్ పంపింగ్ మోటర్ల వద్ద శుభ్రపరిచి, మామిడి తోరణాలు కట్టి ట్యాంకులను అలంకరించారు. పౌరసంబంధాల మరియు సమాచార శాఖ కళాజాత బృందం ఆధ్వర్యంలో మంచి నీటి ప్రాముఖ్యంపై ప్రదర్శన నిర్వహించారు. కళాకారులు పాడిన పాటల్లో స్థానిక ఏఈఈ వరప్రసాద్ రాసిన పాట స్థానికులను ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ తిరుమలేష్, ఏఈఈ వరప్రసాద్, ల్యాబ్ పర్సన్ నజీర్, ముత్యం కళాజాత బృందం సభ్యులు పాల్గొన్నారు

## రోగులకు త్వరితగా సేవలందించండి ఎమ్మెల్యే పాయం



*గుండాల. ప్రజా జ్యోతి 6.*

మండలంలోని రోగులకు అత్యవసర సేవలు అందించాలని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు గురువారం గుండాల మండల పర్యటనకు వచ్చిన ఆయన గుండాలకు మంజూరైన 108 102 అంబులెన్స్లను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గర్భిణీ బాలింత శ్రీలకు అత్యవసర సేవల కోసం మంజూరైన 102 వాహనాన్ని అందరూ ఉపయోగించుకొని అందరూ సంతోషంగా ఉండాలన్నారు ప్రభుత్వ వైద్యశాలతో పాటు 102 108 సేవలను ప్రజలకు అందించాలని సిబ్బందిని కోరారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి కృషి తహసిల్దార్ ఇమ్మానియేల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ మనీష్ రెడ్డి అంబులెన్స్ జిల్లా కోఆర్డినేటర్ ప్రణయ్ గుండాల సీఐ రవీందర్ ఎస్సై రాజమౌళి తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు



*చంద్రుగొండ, డిసెంబర్ 5( ప్రజా జ్యోతి ):*

ఆర్థిక అక్షరాస్యతపై చంద్రుగొండ ఏపీజీవీబీ బ్యాంక్ అధికారులు సిబ్బంది అవగాహన సదస్సు గురువారం చంద్రుగొండ అంబేద్కర్ కాలనీలో నిర్వహించారు. గ్రామాలలో దగ్గర ఉన్న బ్యాంకు మిత్ర లో ఖాతా తెరవాలని ఆ ఖాతాకు మొబైల్ , ఆధార్ నెంబర్ ను లింక్ చేయాలని ఫీల్డ్ ఆఫీసర్ శ్రీలక్షి తెలిపారు . గ్రామ దీపిక స్వరూప సిబ్బంది సత్యం గ్రామస్తులు పాల్గొన్నారు.

## బి ఆర్ టి యు ఆధ్వర్యంలో చిన్నారి కార్తికకు ఘన సన్మానం



*బూర్గంపహాడ్,నవంబర్5, (ప్రజా జ్యోతి ):*

ఐటిసి కార్మిక సంఘం బిఆర్టియు యూనియన్ ,మిత్రబృందం ఆధ్వర్యంలో మంచిర్యాలలో అథ్లెటిక్ అసోసియేషన్ స్టేట్ లెవెల్ 2024 లో జరిగిన జావలిన్ త్రో ఆటలో స్టేట్ సెకండ్ గా నిలిచిన చిన్నారి కార్తికను బిఆర్టియు ప్రెసిడెంట్ సానికొమ్ము శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం ఒకటవ తారీకు జరిగిన అథ్లెటిక్ అసోసియేషన్ స్టేట్ లెవెల్ – 2024 స్టేట్ సబ్ జూనియర్ కాంపిటీషన్లో కేటగిరిలో ఐటిసి భద్రాచలం పబ్లిక్ స్కూల్ నాలుగో తరగతి చదువుతున్న బిట్ర కార్తిక జావలిన్ త్రోలో స్టేట్ సెకండ్ ప్రైజ్ గెలుచుకోవడం అభినందనీయం అని అన్నారు. అంతేకాకుండా చిన్నారి కార్తిక చదువుతోపాటు ఆటల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకి మంచే పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ సిఐటియు యూనియన్ ప్రెసిడెంట్ కేతేపల్లి ప్రవీణ్, సతీష్ పోటు నరసింహారావు, వెంకట్ నారాయణ,సురేష్, కోమటిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సత్యనారాయణ,దయాకర్, ఎం నరేష్,సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శిగా పెంట్యాల వెంకటేష్

*మణుగూరు:, డిసెంబర్ 05, (ప్రజాజ్యోతి):*



హోరా హోరీగా జరిగిన పినపాక నియోజకవర్గ యూత్ యూత్ ఎన్నికల్లో ప్రతాన కార్యదర్శిగా మణుగూరుకు చెందిన పెంట్యాల వెంకటేష్ గెలుపొందారు. బుధవారం సాయంత్రం వెలువడిన ఫలితాల్లో 947 ఓట్లు కైవసం చేసుకొని తన సత్తా చాటారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య వేర్వేరుగా శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం మండల నాయకులు, నూతన అధ్యక్ష ఉపాధ్యక్షులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్బంగా పెంట్యాల వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి యూత్ కాంగ్రెస్ బలోపేతానికి నిరంతరం కృషిచేస్తానని తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ నాయకుల విజయం పట్ల భారీ సంబరాలు



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 5(ప్రజాజ్యోతి )*

గురువారం భద్రాచలం యూత్ కాంగ్రెస్ విభాగంలో భద్రాచలం నియోజక వర్గ అధ్యక్షులుగా ఎడారి ప్రదీప్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీగా చింతిర్యాల సుధీర్ కుమార్ అత్యధిక మెజార్టీతో గెలవడం పట్ల. విజయం సాధించిన ఇరువురిని భద్రాచలంలో యశోద నగేష్, చంద్ర కిషోర్ చౌదరి ఆధ్వర్యంలో భారీగా బాణసంచా పేల్చి.కేక్ కట్ చేసి భారీగా సంబరాలు జరిపారు. ఇరువురు యువ నాయకులు గెలవడం పట్ల భద్రాచలం యువత స్థానిక దత్త రెసిడెన్సీ వద్ద భారీగా సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమం లో ఓబీసీ ఓబిసి పట్టణ అధ్యక్షులు సూరంపూడి రాంప్రసాద్ . యూత్ కాంగ్రెస్ నాయకులు కుందవరపు శ్యామ్. అనిల్ చింతిరాల అరుణ్ రాజ్. అనిత్. రాకేష్. సాయి హరీష్.రమణ.పట్టణ యువత, కాంగ్రెస్ శ్రేణులు అత్యధిక సంఖ్యలో భారీగాపాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లుల ప్రక్రియా పై ప్రజలకు అవగాహన కల్పించాలి

## అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెయ్యాలి

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఎస్పి ,బీవీఫ్ కన్వీనర్ కాళ్ల రంజిత్ డిమాండ్ చేశారు

*టేకులపల్లి, డిసెంబర్ 05,ప్రజాజ్యోతి:*



టేకులపల్లి బిఎస్పి కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీవీఫ్ కన్వీనర్ కాళ్ల రంజిత్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియలో భాగంగా మండలంలోని అధికారులు ఇందిరమ్మ ఇల్ల ప్రక్రియాపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలులో జరిగే మోసాల పట్ల అప్రమత్తం వ్యవహరించేలా అధికారులు ప్రజలలో అవగాహన కల్పించాలి. అర్హులైన లబ్ధిధారులను గ్రామసభ ద్వార గుర్తించి న్యాయబద్ధంగా ఇందిరమ్మ ఇల్లు లా పంపకాలు జరగాలని అధికారులను కోరుతున్నాం.ఎమాత్రం తేడా వచ్చిన లబ్దిదారులను ఐఖ్యం చేసి ఉద్యమం నిర్వహిస్థాము. అన్యాయం జరిగితే పెద ప్రజలకు పక్షాన బహుజన్ సమాజ్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది అయన అన్నారు.

# సహజ వనరుల సంరక్షణ తోనే మనిషి మనుగడ

## భూసార పరిరక్షణ మన బాధ్యత... ఇంచార్జ్ అసోసియేట్ డీన్ డా. ఐ వి ఎస్ రెడ్డి

## వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ మృతిక దినోత్సవం

*అశ్వారావు పేట, డిసెంబర్ 05, ప్రజాజ్యోతి:*




సహజ వనరుల సంరక్షణతోనే మనిషి మనుగడ సాధ్యమవుతుందని, మానవాళికి ఆహారం అందించే నేలను సంరక్షించుకోవటం మన బాధ్యతని వ్యవసాయ కళాశాల ఇంచార్జ్ అసోసియేట్ డీన్ డా. ఐవీఎస్ రెడ్డి అన్నారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ప్రపంచ మృతిక దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐవీఎస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా డిసెంబర్ 5న నిర్వహిస్తున్న ప్రపంచ మృత్తిక దినోత్సవంలో రైతులకు మృత్తిక (నేల) సంరక్షణపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మానవాళికి ఆహారం అందించే నేలని సంరక్షించుకున్నట్లయితేనే భావితరాలకు ఆరోగ్యకరమైన ఉత్పత్తులను అందించగలమన్నారు. రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించి మట్టి నమూనాలు సేకరించే పద్ధతితోపాటు నేల ఆరోగ్య సూచికను ఎలా అర్థం చేసుకోవాలో తెలుసుకోవాలన్నారు. భూమిని పరిరక్షిస్తూనే మంచి దిగుబడులు సాధించేందుకు రైతులు కృషి చేయాలన్నారు. శాస్త్రవేత్త డా. కే నాగ అంజలి మాట్లాడుతూ నేల కోత సమస్యాత్మక భూముల యాజమాన్య పద్ధతులు, వివరిస్తూ రైతులు నేలలపై అవగాహన కలిగి ఉండటం వల్ల వేయాల్సిన పంట దిగుబడి పై నిర్దిష్టమైన వైఖరితో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డా.కె కోటేశ్వర్ డా. టి పావని డా. పి శ్రీలత ,తేజశ్రీ, పలువురు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# తిమ్మపేట ఎత్తిపోతల పథకం ట్రయిల్ రన్ విజయవంతం

## పాల్గొన్న ఎమ్మెల్యే జారే, టిజి ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు

## త్వరలో మంత్రులతో ప్రారంభించి రైతులకు అందిస్తాం...

## రైతులకు నీరందించడమే లక్ష్యం – ఎమ్మెల్యే జారే

## చెక్ డ్యాం నిర్మాణం పై పరిశీలిస్తాం – మువ్వా



*ములకలపల్లి, డిసెంబర్ 05, ప్రజాజ్యోతి:*

ఏళ్ళుగా ప్రారంభానికి నోచుకోక మూలన పడ్డ తిమ్మపేట ఎత్తిపోతల పథకం పంపు హౌస్ స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చొరవతో గురువారం అధికారులు నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైంది. నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వ విజయబాబు, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణలు స్థానిక రైతులతో కలసి ట్రయల్ రన్ ను పరిశీలించారు. మోటార్లు ట్రయల్ రన్ నిర్వహించిన అనంతరం పంపు హౌస్ వద్ద స్థానిక రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఎన్నో ఆశలతో పథకం నిర్మాణానికి తమ భూములలో పంటలను సైతం వదులుకున్నారమని, ఏళ్ళు గడిచిన చుక్క నీరు అందక పోవడంతో నిరాశ చెందినట్లు స్థానిక రైతు గౌరి నాగేశ్వరరావు, మాస్ లైన్ జిల్లా నాయకులు నుపా భాస్కర్ లు తోపాటు రైతులు తెలిపారు. ఖరీఫ్ తోపాటు రబీ కి సైతం నీరు అందించేలా చూడాలని ఈ



సందర్భంగా స్థానిక రైతులు ఎమ్మెల్యే జారే, చైర్మన్ మువ్వా విజయ బాబులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్ల రూపాయల వ్యయంతో రైతుల కోసం నిర్మించిన ఎత్తిపోతల పథకం నిరుపయోగంగా ఉండకుండా త్వరలో మంత్రులతో ప్రారంభించి రైతులకు అందుబాటులో కి తెస్తామన్నారు. అలాగే పంపు హౌస్ ప్రదేశంలో నీరు నిల్వ చేయటానికి అవకాశం ఉంటే చెక్ డ్యాం నిర్మించి రెండు పంటలకు నీరందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా పంథా మాస్ లైన్ జిల్లా నాయకులు నుపా భాస్కర్ ఆధ్వర్యంలో పాలవాగు వలస ఆదివాసీ గ్రామంలో విద్యుత్తు లైన్ మంజూరు అయినా అటవీ శాఖ అధికారుల అభ్యంతరం తో నిలిచిపోయిందని అనుమతులు ఇప్పించాలని ఆదివాసీలు ఎమ్మెల్యే కు వినతి పత్రాన్ని అందజేశారు. అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం పుట్టతోగు గ్రామంలోని పెద్ద చెరువు వద్ద గల నీరు డెలివరీ అయ్యే సంపు ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, ఇరిగేషన్ ఎస్ఈ సురేష్, డిఇ మోతి లాల్, ఏఈలు గపూర్, రామన్, ఎంపిడిఓ రేవతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, నాయకులు కారం సుదీర్, గాడి తిరుపతి రెడ్డి, నాగళ్ల వెంకటేశ్వరరావు, బాల అప్పారావు, ఆజీజ్, కౌలురి ప్రసాద్, మడకం శ్రీనివాస్, కటికనేని ఆదిత్య, సాదం శ్రీనివాస్, సురభి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయినాథుని మందిరాలలో ప్రత్యేక పూజలు

## అభిషేకాలు, అన్నదానాలలో భక్తులు

*అశ్వారావు పేట, డిసెంబర్ 05, ప్రజాజ్యోతి*



మండలంలోని షిర్డీసాయిబాబా మందిరాలలో భక్తులు ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు. వినాయకపురం గ్రామంలో ఉన్న షిర్డీసాయిబాబా మందిరంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అశ్వారావుపేట లోని జంగారెడ్డిగూడెం రోడ్డులో ఉన్న శ్రీ జ్ఞానసాయిబాబా మందిరంలో కొలువుదీరిన సాయినాథునికి మందిర అర్చకులు శుభం దీక్షిత్ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటలకు బాబా మేలుకొలుపుతో ప్రారంభమైన పూజలు 5 గంటల 15 నిమిషాలకు కాకడహారతి 6 గంటలకు బాబాకు పంచామృత అభిషేకాలు నిర్వహించి పూలమాలలతో అలంకరించారు. ప్రత్యేకపూజలు, అష్టోత్తరం జరిపి భక్తులకు దర్శనానికి అనుమతించారు. మధ్యాహ్నహారతి అనంతరం అన్న



దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి 7 గంటలకు పల్లకి సేవచేసి, 8:30 గంటలకు బాబా పవళింపు సేవను(శేజ్ హారతి) కొనసాగించారు.ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీసాయి సేవ సమితి సభ్యులు ముళ్ళపూడి సూరిబాబు, విమల శ్రీదేవి ,రాజేష్, కట్టా సుబ్బారావు, కర్నాటి శ్రీనివాసరావు ,రమాదేవి,గౌరీ,స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే

**వైద్యులు, వైద్య సిబ్బంది గైర్హాజరుపై ఆగ్రహం**

**అస్తవ్యస్థంగా ఉన్న రికార్డుల నిర్వహణపై అసంతృప్తి**

**ప్రభుత్వ వైద్యవ్యవస్థను భ్రష్టుపట్టిస్తే కఠినచర్యలు తప్పవు**

**వైద్య సిబ్బంది పనితీరుపై విచారణకి ఆదేశిస్తా**

**కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు**



*కొత్తగూడెం మునిసిపాలిటీ / డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):*

కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, వైద్య సిబ్బంది పనితీరులో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇతర ఆస్పత్రులకు, ల్యాబులకు పంపిస్తూ ఆస్పత్రిని రిఫరల్ ఆస్పత్రిగా మార్చివేశారని రోగులు, రోగుల బంధువుల నుంచి పలు ఫిర్యాదులు అందటంతో స్పందించిన ఎమ్మెల్యే గురువారం ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. 39 మంది వైద్యులకుగాను 12 మంది వైద్యులు మాత్రమే విధులకు హాజరుకావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరు రిజిష్టరు నిర్వహణలో లోపాలను గుర్తించి సూపరింటెండెంటును మందలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య వ్యవస్థ అస్తవస్థానంగా మారిందని, వైద్యులు, వైద్య సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. పర్యవేక్షణ లోపంతో సిబ్బంది సమయపాలన పాటించకుండా విధులపట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని దీన్ని సహించేది లేదన్నారు. వైద్య సేవల్లో జరుగుతున్న లోపాల కారణంగా ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులసంఖ్య ఘననీయంగా తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల్లో నిఘా విభాగం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, వైద్య పరికరాలు, మందులు, సిబ్బంది కొరతపై ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థను భ్రష్టుపట్టించే చర్యలను సహించబోనని, సిబ్బంది పనితీరుపై విచారణకు ఆదేశిస్తానని చెప్పారు. ప్రభుత్వ వైద్యశాలల బలోపేతం, కొత్తగూడెం జిల్లా ఆస్పత్రి, పాల్వంచ ఆస్పత్రి, రామవరం మాతా శిశు ఆస్పత్రి, మెడికల్ కళాశాలపై ప్రేత్యేక ధ్రుష్టి సారించి పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని చేరువ చేసే విధంగా నిరంతరంకృషిచేస్తానని, ఇకముందు తరచూ ఆస్పత్రులను పర్యవేక్షిస్తానని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, టిజిఎస్ జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాస్, నాయకులు నేరెళ్ల రమేష్, పల్నాటి ప్రశాంత్, కె జోసెఫ్ తదితరులు వున్నారు.

## నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుంపుల పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

**సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు...**

**నియోజకవర్గ యూత్ కన్వీనర్ గుంపుల రవితేజ**



*ములకలపల్లి, డిసెంబర్ 05, ప్రజాజ్యోతి:*

ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండలానికి చెందిన గుంపుల రవితేజ విజయం సాధించారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషి చేసిన మిత్రులు, శ్రేయోభిలాషిలు, సన్నిహితులు, కాంగ్రేస్ పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ వర్గంలో పార్టీ బలోపేతానికి పాటుపడుతూ, పని చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## NFIR/SCRE సంఘం మర్రి రాఘవయ్య గెలుపుకు సంఘీభావం తెలిపినిన ఐ ఎన్ టి యుసి నాయకులు

*కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):*

రైల్వే ట్రేడ్ యూనియన్ ఎలక్షన్స్ లో భాగంగా కాజిపేట్ లో SCREసంఘ్, NFIR విజయాన్ని కాంక్షిస్తూ గురువారం INTUC సింగరేణి కోల్ మైన్స్ INTUC సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ తాగ్యరాజన్ , ఆల్బర్ట్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ. రజాక్, పితంబర్రావు, జై వెంకటేశ్వర్లు, సకినాల సమ్మయ్య, కలవల శ్రీనివాస్ , రమాకాంత్ ,రమేష్, తుంగ శేఖర్ కాజీపేటలో SCRE సంఘ్ డిప్యూటీ డివిజనల్ సెక్రటరీ చింత మురళి , CWC మెంబర్ S. వెంకట్నారాయణ, సెక్రటరీలు, ముస్తాక్, పుల్ల అభిలాష్, నర్సింగరావు, చార్మెన్లు, D. రాజేందర్, నర్సింగరావు, ట్రెసరర్ ఎండీ. యాకుబ్ పాషా, ఆఫీస్ బేరర్స్ సమ్మయ్య, లక్ష్మణ్, కోటి, రాజేందర్, పాక రాజ్ కుమార్ తదితరులను కలిసి ట్రేడ్ యూనియన్ ఎలక్షన్స్ లో కష్టపడి మర్రి రాఘవయ్యని NFIR/SCRE సంఘ్ కి ఘనవిజయం చేకూర్చాలని ఆకాంక్షిస్తూ సంఘీభావం తెలుపడం జరిగింది.